విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

నూతన బార్ పాలసీకి దరఖాస్తు

విశాలాంధ్ర-రాయచోటీ: నూతన బార్ పాలసీకి సంబందించిన కల్లు గీత కార్మికుల బార్ కు సంబందించి గజట్ ను ఈ రోజు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సయిజ్ అధికారి (డిపిఈవో) అన్నమయ్య జిల్లా జి.మధుసూదన్, అన్నమయ్య జిల్లా ప్రొహిబిషన్, ఎక్సయిజ్ అధికారి కార్యాలయంలో విడుదల చేయడం జరిగినది. జిల్లాకు కేటాయించిన ఒక బార్ ఈడిగ ఉప కులమునకు కేటాయించారు. ఈ బార్ బి.కొత్తకోటకు కేటాయించబడినది. ఇందుకు గాను సదరు కులమునకు చెంది 21 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 5 లక్షలు దారావత్ చెల్లించాలి. ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలి. తదుపరి 30వ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్దతిలో బార్ కేటాయింపుజరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సయిస్ సూపరింటెండెంట్ జోగేంద్ర, సిఐ గురుప్రసాద్ లు పాల్గొన్నారు.

రెవిన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయండి

- కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటీ: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన విజ్ఞప్తులు, భూముల రీ సర్వే, భూమి రికార్డుల శుద్ధి, రికార్డుల అప్డేషన్ తదితర రెవెన్యూ అంశాల్లో అధికారులు నిబద్ధతతో వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని శ్రీసాయి శుభ ఫంక్షన్ హాల్‌లో రెవెన్యూ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ పవర్స్, భూమి రికార్డుల శుద్ధి, భూ అక్రమణల నివారణ, ప్రజలతో వ్యవహరించే విధానం, పాత భూ వివాదాల పరిష్కారం తదితర అంశాలపై రెవెన్యూ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అంశాలపై కీలక సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, డిఆర్‌ఓ మధుసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నిశితంగా పరిశీలించి ..మిగతా 2లో

వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొదించుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఫ్రెష్‌మెన్ ఇండక్షన్ ప్రోగ్రామ్-2025లో భాగంగా కేఎస్‌ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం "పర్సనాలిటీ డెవలప్‌మెంట్"పై ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని 21 ఆగస్టు 2025న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటకల్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి, ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్, ..మిగతా 2లో

ప్రతి గ్రామంలో స్వామిత్వ సర్వే తప్పనిసరి

- డిఎల్‌డిఓ అధికారి శేషయ్య

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం: మండలంలోని నాగిశెట్టిపల్లె సోమి రెడ్డి పల్లె సచివాలయం తనిఖీ చేశారు. అదేవిధంగా మండలంలో ఉన్న పరిధిలో అన్ని గ్రామ పంచాయతీలు ..మిగతా 2లో

విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: రాయచోటి విలేకరి వల్లెపు శ్రీరాములపై దాడి చేసి గాయపరిచిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అన్నమయ్య జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. విలేకరి వల్లెపు శ్రీరాములుపై గత శుక్రవారం జరిగిన దాడికి వ్యతిరేకంగా రాయచోటి పట్టణం బోస్ నగర్‌లోని ..మిగతా 2లో

జూదం ఓపెన్ జీవితం క్లోజ్

- స్మార్ట్ దోపిడీకి పన్నాగం / - ఆన్‌లైన్‌లో మట్కా జూదం మాయ / - విస్తరిస్తున్న యాప్ లింకులు

- పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనాధారంపై విషపు వల

విశాలాంధ్ర-లింగాల: వారానికి ఒక్కసారి కూర కొనడం కూడా భారమైన ఈ రోజుల్లో, చాలా మంది తమ కష్టార్జితాన్ని ఒక్క క్లిక్‌తో మట్టిలో కలిపేస్తున్నారు. ఒకప్పుడు బీడీ కేంద్రాల్లో రహస్యంగా సాగిన మట్కా జూదం, ఇప్పుడు ఆన్‌లైన్ యాప్‌ల రూపంలో పునర్జన్మ ఎత్తి, కుటుంబాలను నాశనం చేస్తోంది.

టెక్నాలజీ వలలో మట్కా

గతంలో గ్రామాల్లో మూలలో బీడీ దుకాణాల్లో నిర్వహించిన మట్కా జూదం, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్‌లలో మూడో పక్ష యాప్‌ల రూపంలో చొచ్చుకొస్తోంది. ఈ యాప్‌లు ప్లే స్టోర్, యాప్ స్టోర్‌లలో లేనప్పటికీ, టెలిగ్రాం, వాట్సాప్, ఫేస్‌బుక్ మెసెంజర్ వంటి మాధ్యమాల ద్వారా లింకుల రూపంలో విస్తరిస్తున్నాయి. సారా 777, మట్కా 567, కింగ్ మట్కా రాజా వంటి పేర్లతో ఈ యాప్‌లు యువత జేబులను, కూలీ కుటుంబాల జీవనాధారాన్ని గుప్పిట్లోకి తీసుకుంటున్నాయి.

కఠిన చర్యలు అవసరం

ఈ యాప్‌లు భారతదేశ ఆన్‌లైన్ గేమింగ్ నిబంధనలకు విరుద్ధం. పోలీసులు కొన్ని సందర్భాల్లో చర్యలు తీసుకుంటున్నప్పటికీ, రహస్యంగా నడిచే ఈ యాప్‌లను గుర్తించడం కష్టంగా మారుతోంది. టెలిగ్రాం, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా లింకులు షేర్ అవుతుండటంతో, సైబర్ క్రైమ్ విభాగానికి సాంకేతికంగా బలమైన చర్యల ప్రణాళిక అవసరం.

మాయలో పడితే జీవితం వెనక్కే

ఆశ మనిషిని ముందుకు నడిపిస్తుంది, కానీ ఆన్‌లైన్ మట్కా వంటి మాయలో పడితే జీవితం వెనక్కి జారుతుంది. ఈ జూదం ఒక ఆట కాదు, భవిష్యత్తును నాశనం చేసే రాక్షసం. తల్లిదండ్రులు, సమాజం అప్రమత్తంగా ఉండి, ఈ విషవలయం నుంచి యువతను, కుటుంబాలను కాపాడాలి. ..మిగతా 2లో

జూదం కాదు, జీవనద్రోహం

ఈ మట్కా యాప్‌లు కేవలం డబ్బును గుంజడమే కాదు, మనిషి ఆశలను, మనోబలాన్ని నాశనం చేస్తున్నాయి. పేదరికం, ధనవంతుల జీవనశైలి పట్ల అసంతృప్తి మధ్య చిక్కు కున్న వారు, త్వరగా డబ్బు సంపాదించే మాయమార్గంగా ఈ జూదాన్ని ఎంచుకుంటున్నారు. కూలీలు, రోజువారీ కూలీలు, చిన్న వ్యాపారులు, విద్యార్థులు ఈ యాప్‌లకు ప్రధాన లక్ష్యం. వీరి ఆర్థిక రిజర్వులు తక్కువగా, ఆశలు ఎక్కువగా ఉండటం దీనికి కారణం.

మట్కా జూదం చరిత్ర

మట్కా జూదం 1950లలో ముంబైలో మొదలైంది. మొదట న్యూయార్క్ కాటన్ ఎక్స్ఛేంజ్ నుంచి బాంబే కాటన్ ఎక్స్ఛేంజ్‌కు వచ్చే కాటన్ ధరలపై పందెం వేసేవారు. తర్వాత, మట్టి కుండ (మట్కా)లో చీటీలు వేసి సంబర్లు గీసే పద్ధతి ప్రవేశపెట్టారు. రతన్ ఖత్రి, కల్యాణ్జీ భగత్ వంటి వ్యక్తులు మట్కాను ప్రజల్లో విస్తరింపజేశారు. 1962లో మెయిన్ బజార్ మట్కా, వర్లీ మట్కా వంటి ఆటలు రూ.1తో పాల్గొనే సౌలభ్యంతో పేద, మధ్యతరగతి వర్గాలను ఆకర్షించాయి. 1970ల నాటికి మట్కా దేశవ్యాప్తంగా విస్తరించి, అనేక కుటుంబాలను నాశనం చేసింది.

సైకో తండ్రి నుంచి బాలికకు రక్షణ

- పోలీసుల మానవత్వంపై ప్రశంసలు

2లో

రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: భారతరత్న ,భారత మాజీ ప్రధాని, ఏఐసిసి మాజీ అధ్యక్షులు స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, కారణ జన్ముడు, యుగ పురుషుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి 2లో

బిజెపికి రాజీనామా

నాయకుల తీరును నిరసిస్తూ

- సింగారెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్రంలోని బీజేపీ నాయకుల తీరును నిరసిస్తూ తాను ఆ పార్టీకి రాజీనామా చేయాలని ..2లో

గ్రామస్తుల అభ్యంతరం

ప్రాసెసింగ్ యూనిట్‌కు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల పురపాలికకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్‌ను ..మిగతా 2లో

త్వరలో అన్ని మండలాల్లో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్లు

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- 60 రోజుల్లో నిర్మాణాలు పూర్తి, 90 రోజుల్లో నిర్వహణలోకి రావాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్.. 90 రోజుల్లోనే జిల్లాలోని అన్ని మండలాల్లో అమలులోకి రానున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల ప్రణాళిక, డిజైన్ల గురించి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ వారు రూపొందించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవనాల నిర్మాణాల డిజైన్లను పవర్ పాయింట్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా రూపుదిద్దుకోనున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణాలు అన్ని మండలాల్లో ఒకే డిజైన్‌తో ఉండాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ..మిగతా 2లో

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి

- అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి

విశాలాంధ్ర-రాయచోటీ: ప్రస్తుత సమాజంలోని ప్రజలు యువతి యువకులు మత్తు పదార్థాలకు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి కోరారు. రాయచోటి శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో బుధవారం ర్యాగింగ్, మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

సంక్షిప్త వార్తలు

స్తంభించిన బిఎస్ఎన్ఎల్ సేవలు

విశాలాంధ్ర-కొండాపురం: ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అందుబాటులో లేకపోవడంతో గత ఐదు రోజుల నుంచి బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కూడా ఇలానే జరుగుతున్నప్పటికి అధికారుల చర్యలు నామ మాత్రమే అని పలువురు వినియోగదారులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సైకో తండ్రి నుంచి బాలికకు రక్షణ

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కన్న బిడ్డలను సంరక్షించాల్సిన తండ్రి వ్యసనాలకు బానిసై వారిని కష్టాలపాలు చేస్తున్న ఘటనలు నేటి సమాజంలో కో కొల్లలు. స్థానిక పురపాలక పరిధిలోని హిందూ స్మశాన వాటికలో పనిచేస్తున్న హనుమంతు అనే వ్యక్తికి ముగ్గురు సంతానం. ఇతని భార్య ఉపాధికై కువైట్ దేశానికి వెళ్లడంతో పిల్లల ఆలనా పాలనా కరువైంది. హనుమంతు నిత్యం మద్యం సేవిస్తూ పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తూ ఉండటం అధికమైంది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు ఏఎస్ఐ రాజారెడ్డి దృష్టికి తేవడం, ఆయన సిఐ విశ్వనాథరెడ్డితో చర్చించి సిఐ ఆదేశాను సారం హనుమంతు ఒక కుమార్తెను కానిస్టేబుల్ జయంతి సహకారంతో తిప్పలూరులోని ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథాశ్రమంలో చేర్పించడం జరిగింది. పోలీసుల చొరవపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాసెసింగ్ యూనిట్‌కు గ్రామస్తుల అభ్యంతరం

మొదటి పేజీ తరువాయి

మండలంలోని పెద్దనపాడు గ్రామ శివారు గుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేయాలని అధికారులు భావించి ఆ మేరకు బుధవారం ఆ ప్రాంతానికి పరిశీలనకు వెళ్లగా గ్రామస్తులు అక్కడకు చేరుకొని అభ్యంతరం వ్యక్తం చేసిన ఘటన చోటు చేసుకుంది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ, మండల తహసీల్దార్ శోభన్ బాబు, పుర కమిషనర్ శేష పని స్థల పరిశీలన నిమిత్తం అక్కడికి వెళ్లడం జరిగింది. తొలి నుండి ఎర్రగుంట్ల పురపాలిక వ్యర్థాలను అక్కడికి తరలించేందుకు పలు దఫాలు అధికారులు ప్రయత్నించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. పెద్దనపాడు గ్రామస్తులు డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టే ఉత్తర్వులు కూడా పొంది ఉన్నారు. అయితే తాజాగా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పేరిట అదే న్యాయస్థానం నుండి అధికారులు సానుకూల ఉత్తర్వులు సాధించారు. అయినప్పటికీ గ్రామస్తులు అధికారుల ఎదుట తమ నిరసన వ్యక్తం చేయడం గమనార్హం. కాగా అక్కడి నుండి వెనుదిరిగిన అధికారుల బృందం కడప రోడ్డులోని జువారి రైల్వే కట్ట వద్ద కొనసాగుతున్న తాత్కాలిక డంపింగ్ యార్డ్ పరిసరాలను పరిశీలించారు.

విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

మొదటి పేజీ తరువాయి

విద్యావంతుల వేదిక కార్యాలయంలో బుధవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్ మాట్లాడుతూ సుండుపల్లె మండలం రాచమానపల్లెకు చెందిన వల్లెపు శ్రీరాములు ఎంతోకాలంగా అనుభవంలో ఉన్న భూమిలో మామిడి చెట్లు నాటుకుంటుండగా ఆ భూమిపై హక్కు లేని వైసిపి నాయకుడు ఆనంద రెడ్డి తన అనుచరులను శ్రీరాములు పైకి పంపించి కట్టలు రాళ్లతో దాడులు చేయించాడని తీవ్రంగా గాయపడిన విలేఖరి ఆసుపత్రి పాలయ్యాడని ఇది సరైన పద్ధతి కాదని సమస్య ఏదైనాప్పటికీ శాంతియుత మార్గాలలో సమస్యను పరిష్కరించుకోవాలి కానీ దాడులతో పరిష్కారం కాదని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ శ్రీరాములు ఒక జర్నలిస్టుని తెలిసి కూడా అతనిపై శారీరక హింసకు పాల్పడటం క్షమించ రాని నేరమని జరిగిన సంఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి నేరస్తులను అదుపులోకి తీసుకోవాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు. భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన పత్రికా రంగంలో పనిచేసే విలేకరులపై దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన అన్నా రు. వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నప్పటికీ ఈ రకమైన దాడులకు పాల్పడటం ఆగడం లేదని ఆరోగ్యం విద్యావంతుల వేదిక నాయకుడు జీవానందం అన్నారు. విలేకరులైన మేధావులైన డాక్టర్లైన ప్రజాస్వామ్యవాదైనా బలహీనవర్గాలంటే కొంతమందికి చిన్న చూపుగా ఉందని వారు ఎక్కుదున్నా దాడులకు గురి కావడం బాధితులుగా మారిపోవడం జరుగుతోందని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని లేనిచో ప్రజాస్వామ్యానికి విలువ లేదని రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు టి రమేష్, ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మారుతి శంకర్ రజక సంఘం శ్రీనివాసులు విద్యావంతుల వేదిక చిన్నప్ప అన్నారు.

జూదం 'ఓపెన్' జీవితం 'క్లోజ్'

ఆశతో మొదలై అప్పులతో ముగిసే ఆట

'రూ.50 పెట్టండి, రూ.5000 గెలవండి' వంటి ఆకర్షణీయ నినాదాలతో ఈ గేమ్‌లు ఆకట్టుకుంటాయి. మొదట్లో చిన్నచిన్న లాభాలు చూపించి, ఆశాజనకంగా ముంచెత్తుతాయి. కానీ, కొద్ది రోజుల్లోనే వందలు పెట్టి, వేలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది. నెల జీతం మొత్తం కోల్పోయినవారు, బంగారం అమ్ముకున్నవారు, అప్పుల ఊబిలో మునిగిన కుటుంబాలు అనేకం. కొన్ని సందర్భాల్లో కుటుంబ పెద్ద ఆత్మహత్య చేసుకోవడం వంటి విషాద ఘటనలు కూడా నమోదయ్యాయి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పులివెందుల రూరల్ సిఐ ఎన్‌వి రమణ

ప్రజలు మట్కా జూదానికి బానిసలై కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. పులివెందుల రూరల్ పరిధిలో మట్కా జూదం ఆడించే బీటర్లపై ఇప్పటికే ఉక్కుపాదం మోపి అణిచివేశాం. ఇంకా ఎవరైనా మట్కా బీటర్లు, జూదం ఆడిస్తున్నట్లు తెలిసినా లేదా మట్కా జోలికి వెళ్లినా.. వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఈ ఆన్‌లైన్ మట్కా జూదం జోలికి పోకూడదు.

రెవిన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయండి

మొదటి పేజీ తరువాయి

నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వీఆర్వోలు, తాసిల్దారులు, ఆర్డీఓలను ఆదేశించారు. ప్రతిరోజూ రెవెన్యూకు సంబంధించిన పనుల్లో కొంత గ్యాప్ కనిపిస్తోందని, సరైన పరిజ్ఞానం లేకపోవడం, తెలుసుకోవాలన్న జిజ్ఞాస లోపించడం వల్ల అలస్యాలు జరుగుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామానికి ఒక వీఆర్వోను కేటాయించినప్పటికీ గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఇబ్బందులు ఏమిటని కలెక్టర్ ప్రశ్నించారు. జిల్లాలో రీ సర్వే, జాయింట్ ఎల్పీఎంల సమస్యలు అనేకం పెండింగ్ లో ఉన్నాయని, దీంతో 965 కుటుంబాలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ పవర్స్, భూమి రికార్డుల శుద్ధి భూ ఆక్రమణల నివారణ, ప్రజలతో వ్యవహరించే విధానంపై పాత భూ వివాదాల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి, రికార్డుల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవడం, సమస్యలను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించడంపై దృష్టి సారించే అంశాలపై శిక్షణ నిచ్చారు.

రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు

మొదటి పేజీ తరువాయి

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. బుధవారం వేంపల్లిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం ,పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,నాగరాజు, ఐచర్ రమణ, వినయ్, సాయి ,రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు కుంచం వెంకటసుబ్బారెడ్డి ,ఆ పార్టీ నాయకులు కృష్ణ , సాధక్ వల్లి,ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

నాయకుల తీరును నిరసిస్తూ బిజెపికి రాజీనామా

మొదటి పేజీ తరువాయి

నిర్ణయించుకున్నానని జిల్లాకు చెందిన కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచార కమిటీ కన్వీనర్ సింగారెడ్డి శ్రీరామచంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను బీజేపీ ప్రాథమిక, క్రియాశీలక సభ్యత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచార కమిటీ కన్వీనర్ పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయించానని తెలిపారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు ఫ్యాక్స్, వాట్సాప్ ద్వారా పంపానని తెలిపారు. తాను 12సంవత్సరాలుగా బీజేపీలో, అంతకుముందు 12 రైతు ఉద్యమాల చేపట్టి రైతాంగానికి తనవంతుగా తోడ్పాటు అందించానని తెలిపారు. రైతు దీక్ష, పసుపు దీక్ష, చక్కెర ఫ్యాక్టరీ, ఫీవర్ ఆస్పత్రి పోరు తదితర ఉద్యమాలు చేపట్టి పాలకుల్లో కదలికలు తేవడం జరిగిందన్నారు. సమాజ సేవలో ముందున్న తనకు బీజేపీ అండగా ఉంటుందని, మంచి వేదికగా ఉంటుందని భావిస్తూ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సమక్షంలో చేరడం జరిగిందన్నారు. అయితే తన పదవీ కాలంలో మానసిక క్షోభ ఎదుర్కొంటూ పార్టీలోనే పోరాడాల్సి వచ్చిందన్నారు. ఏ ఉద్యమం చేయాలన్నా అనేక అడ్డంకులు ఎదురయ్యేవన్నారు. పార్టీ అధిష్ఠానం స్థానిక సమస్యలపై పోరాడాలని చెబుతున్నా ఏపీ బీజేపీలో అందుకు విరుద్ధమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. నాయకుల తీరు కారణంగా రాష్ట్రంలో బీజేపీ ఓటు శాతం రోజురోజుకు తగ్గుతూ వస్తోందన్నారు. రాష్ట్ర బీజేపీ అధికారంలోకి రావాలన్న తపన ఇక్కడి నాయకుల్లో లేకపోయిందన్నారు. ఈ విషయంగా కేంద్ర పార్టీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో బీజేపీ నాయకుల్లో కొందరు టీడీపీ, మరికొందరు వైసీపీతో కలిసి ఉన్నారని, వారివారి వారిస్వార్థ రాజకీయాల కారణంగా సాధారణ నాయకులు ఎదగకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

మొదటి పేజీ తరువాయి

బిహేవియరల్ ట్రైనర్ డాక్టర్ వరప్రసాద్ ప్రధాన వక్తగా హాజరయ్యారు. కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు వంటి అంశాలను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రొఫెసర్ మరియు హెచ్ అండ్ ఎస్ విభాగ అధిపతి డాక్టర్. రమేష్ బాబు, ఎమ్.మేరీ జాస్మిన్ పాల్గొన్నారు.

త్వరలో అన్ని మండలాల్లో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్లు

ఇప్పటికే.. కడప నగరంలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందించే లక్ష్యంగా ప్రతి మండలంలో ఒక ప్రధాన పాఠశాలలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ షెడ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి 60 రోజుల్లో సివిల్ వర్క్ పూర్తి చేసి, మరో 15 రోజుల్లో అన్ని రకాల పరికరాలను ఏర్పాటు చేసి ట్రయిల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ నిర్మాణ ప్రక్రియ మొత్తం 90 రోజుల్లోపే పూర్తి చేసి.. కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, డీఈవో శంషుద్దీన్, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, హౌసింగ్ పీడీ రాజారత్నం, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో స్వామిత్వ సర్వే తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి

గ్రామాల వారిగా స్వామిత్వ నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలో ఉన్న అన్ని గ్రామాల వారిగా స్వామిత్య గ్రామ పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్లు సచివాలయం సిబ్బందితో కలసి స్వామిత్వపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని మండల పంచాయతీల వారీగా సచివాలయం సిబ్బంది కార్యదర్శులు ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలని ఇన్చార్జి సర్వేయర్ డిఎల్‌పిఓ శేషయ్య కలిసి నాగిశెట్టిపల్లె పంచాయతీలో సచివాలయాలను తనిఖీ చేసి ఆ పంచాయతీ గ్రామ ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలను ఇచ్చారు. ప్రభుత్వాలు మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామాల వారిగా భూ సర్వే గ్రామ సర్వే కార్యక్రమం ఉంటుందని గ్రామాలలో కూడా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో జిల్లా కలెక్టర్ అధికారులుఆదేశాలతో మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో ఇంటింటి సర్వే భూ సర్వే కార్యక్రమం చేపట్టాలని అధికారుల ఆదేశాలు ఇచ్చారని అందులో భాగంగానే గ్రామాలలో సర్వే చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో ప్రతి గ్రామంలో సర్వే వేగవంతంగా చేయాలని అధికారులు ఆదేశాలిచ్చారని ఈ సర్వే ద్వారా గ్రామాలలో భూ సర్వే వివరాలతో పాటు కుటుంబ వివరాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గంప వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు, సర్వేయర్లు, సచివాలయం కార్యదర్శి సిద్ధార్థ సిబ్బంది పాల్గొన్నారు.

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి

మొదటి పేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని, ర్యాగింగ్ రహిత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ర్యాగింగ్ 1997 ఆక్ట్ ప్రకారం నేరం రుజువైతే ఆరు నెలల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష, ఐదు వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. కళాశాల ఆవరణలో ర్యాగింగ్, మత్తు పదార్థాల వినియోగం వలన జరిగే అనర్ధాలను విద్యార్థులు అవగాహన కోసం దృశ్య రూపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ విష సంస్కృతిని ప్రతి విద్యార్థి బహిష్కరించి క్రమశిక్షణతో విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అభిప్రాయపడ్డారు. మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి కుంగిపోయి ఆత్మహత్యలకు దారితీస్తుందని వివరించారు. ర్యాగింగ్, మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ సూపరిటెంట్ ఆఫ్ పోలీస్‌ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. పోలీసు సిబ్బంది, ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ నాగేంద్ర, ర్యాగింగ్, డ్రగ్ అబ్యూస్ కమిటీ కన్వీనర్ మురళి, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి కే.రెడ్డయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆందోళన వద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ వస్తుంది

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల వ్యాప్తంగా వికలత్వం పెన్షన్లలో నోటీసులు ఉన్నందున వికలాంగులు అధైర్య పడవలసిన పనిలేదని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ వస్తుందని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ సభ భవనంలో నోటీసుల అందిన వికలాంగుల నుండి వినతి పత్రాలను స్వీకరించినట్లు తెలిపారు. వీరి వివరాలను వాట్సాప్ ద్వారా పై స్థాయి అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. అధికారులు వీరందరికీ రీటెస్ట్ నిర్వహించి అర్హులైన వారందరినీ గుర్తిస్తారని తెలియజేశారు. మండలంలో సుమారు 30 మంది పైనవికలత్వం పింఛన్దారులకు నోటీసులు అందినట్లు తెలిపారు. వారికి సంబంధించిన సదరం సర్టిఫికెట్లతో దరఖాస్తు అందించినట్లు తెలిపారు. ఇవన్నీ పరిశీలించి అర్హులైన వారందరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత బోగస్ పింఛన్లపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా
- సబ్ కలెక్టర్‌కి వినత పత్రం

విశాలాంధ్ర-రాజంపేట: రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటి యుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి సభ్యులు పి. ఎల్ నరసింహులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మహేష్,జిల్లా అధ్యక్షుడు గంగాధర్, భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి సికిందర్, సిపిఐ ఏరియా కార్యదర్శి ఎం.శివరామ కృష్ణదే వర, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఈ. నాగేశ్వరరావు లు మాట్లాడుతూ చదువుకున్న లక్షలాదిమంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో స్వయం ఉపాధిగా ఆటోలు, వ్యాన్లు, ట్యాక్సీలను ప్రైవేట్ ఫైనాన్సర్లు నుండి అప్పులు తీసుకుని మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తూ ప్రభుత్వానికి కోట్లాది రూపాయులు పన్నులు చెల్లిస్తూ కంటి మీద కునుకులేకుండా కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. 2024 సం? ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీల మేరకు ఆటోడ్రైవర్లు 'మోటరు కార్మికులకు వాహనమిత్ర క్రింద రూ.15 వేలు ఇస్తామని, జరిమానాలు పెంచే జీ.ఓ.నెం: 21, 31ను రద్దు చేస్తామని, మోటర్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని, ప్రతి ఆటో కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని, ఉచితంగా చంద్రన్న ప్రమాద భీమా రూ.10 లక్షలు అమలు చేస్తామని, పక్క రాష్ట్రాలకంటే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకుండా ఆటో కార్మికులను గాలి వదిలేసారని దుయ్యపడ్డారు. దినదిన గండం నూరేళ్ల ఆటో కార్మికులు జీవిస్తున్నారని, వారి జీవితాలను కాపాడడం కోసం ప్రభుత్వం వెంటనే ఈ చలానాలను రద్దుచేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు. నాగేంద్ర మౌలా, రమణ, గుండాలు, బలరా, రమణయ్య, నాయుడు. నాయక్, కొండయ్య, చందు, శ్రీహరి, శ్రీనాయక్, మనోహర్, భాను, నిర్మాణ నాయకులు నర్సింహులు, చంద్ర, సుబ్రహ్మణ్యం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు మానవతా శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ నేటి గురువారం పట్టణంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ జరగనుంది. ఉదయం 9 గంటలకు స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్దకు ప్రతి ఒక్కరూ చేరుకోవాలని సంస్థ శాఖ చైర్మన్ రఘురాం రెడ్డి కోరారు.

అసంపూర్తి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గాలివీడు: అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేసుకోవాలని ఎంపిడిఓ చంద్రమౌళీశ్వర్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం హౌసింగ్ ఏఈ రమేష్ నాయక్ తో కలసి వెలిగళ్ళు లేఔట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎల్, ఆర్ఎల్, ఆర్సీ స్టేజ్‌లో ఉన్న ఉన్న వాటిని పూర్తి చెయ్యాలని లబ్ధిదారులకు సూచించారు. మోల్డింగ్ దశలో ఉన్న ఇళ్లకు అదనంగా బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి అవకాశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కేంద్ర ప్రభుత్వ సారధ్యంలోనే స్వచ్ఛభారత్ మిషన్ సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణానికి అవకాశం లభించింది. ఇప్పటివరకు వ్యక్తిగత మరుగుదొడ్ల సౌకర్యం లేనివారు రెండు రోజుల్లోపు గ్రామ సచివాలయాల్లోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను సంప్రదించాలని ప్రభుత్వం సూచించింది. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోదలచినవారు తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పత్రాలతో సంప్రదించాల్సి ఉందని అధికారులు తెలిపారు.

నేడు వేంపల్లిలో శాంతిర్యాలీ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో గురువారం ఉదయం 9నుంచి10గంటల వరకు శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు మానవతా అడ్వైజర్ బోర్డు సభ్యులు రాజారాం, చైర్మన్ చక్రపాణిరెడ్డి, రీజనల్ చైర్మన్ చాలా బాలాజీ ఈసీ ఎమర్జెన్సీ బత్తల చలపతి, గురు ప్రసాద్‌లు తెలిపారు. ఆ మేరకు వేంపల్లి సిఐ నరసింహులును అనుమతి కోరినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఎస్‌పిఎస్‌పిపై సమావేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎస్‌పిఎస్‌పి కార్యక్రమంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐ హెచ్‌హెచ్‌ఎల్, శానిటేషన్, ట్యాంకు క్లీనింగ్, క్లోరినేషన్ వంటి పనులకు సంబంధించి గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో వెంకటరమణయ్య సూచనలు చేశారు.

ప్రపంచ శాంతే మానవత లక్ష్యం: చైర్మెన్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రపంచ శాంతే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యం అని చైర్మెన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ అన్నారు. మానవత స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో ఆగష్టు 15 నుండి 22 వరకు జరుగుతున్న ప్రపంచ శాంతి వారోత్సవాలలో భాగంగా బుధవారం రైల్వే స్టేషన్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ దగ్గర నుంచి పాత బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు తీవ్రమైన ఆపదలో ఉన్న వారికి ఉడత భక్తిగా సహాయం అందించి ఆదుకోవడమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మెన్ వెంకటరమణ, కార్యదర్శి చంగల్ రెడ్డి, కన్వీనర్ సి నాగేంద్ర, ప్రెసిడెంట్ చంద్రమోహన్ రాజు, కోశాధికారి పి నిరంజన్, డైరెక్టర్స్ కె బాలకృష్ణంరాజు,ఎ శ్రీనివాసరాజు,ఎస్ మస్తాన్ భాష, నరస రామిరెడ్డి, మందల రామకృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాచపూటి వాసు, నాగరాజు, మునికృష్ణ, ఉంగరాల కృష్ణ, మోహన్ రాజు, రవివర్మ, శీను,రవి, మధుసూదన్ రెడ్డి, సుబ్రమణ్యం రాజు, కోటి, సుబ్రమణ్యం రెడ్డి, ఉదయ్ కుమార్, తులసీ వెంకటేష్, చంగల్ రాజు, జయచంద్రరాజు, కృష్ణయ్య, రాఘవేంద్రరాజు పాల్గొన్నారు.

హరిత ఫౌండేషన్ సేవలు ఎంతో విలువైనవి

- ఎంఈఓలు ఎస్.మస్తాన్ వలి, ఓ.నిర్మల

విశాలాంధ్ర-కలసపాడు: ప్రభుత్వ విద్యారంగానికి, సమాజ శ్రేయస్సుకు హరిత ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని కలసపాడు, కాశి నాయన ఎంఈఓలు మస్తాన్ వలి, ఓ నిర్మల పేర్కొన్నారు. బుధవారం కలసపాడులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు హరిత ఫౌండేషన్ ట్రెజరర్ కె శేష సాయి కుమార్ మరియు కోఆర్డినేటర్ పరిమళ జ్యోతి ఆధ్వర్యంలో మై వాయిస్ కార్యక్రమం జరిగింది. మండలంలోని ప్రభుత్వ హై స్కూల్స్ నందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించి ప్రథమ స్థానం పొందిన జడ్పీహెచ్ఎస్ తెల్లపాడు విద్యార్థిని జైష్ణవికి 5 వేలు, ద్వితీయ స్థానం పొందిన బాలికోన్నత పాఠశాల విద్యార్థిని మల్లేశ్వరి కి 3వేలు, తృతీయ స్థానం పొందిన జడ్పీహెచ్ ఎస్ ఇ.రామాపురం విద్యార్థిని కావ్య కు 2వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడంతో పాటు, పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ మెమెంటోలు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు అందించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఫౌండేషన్ తరపున బాలుర ఉన్నత పాఠశాల టీచర్ పి.కృష్ణవేణిని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల యందు చదువుతున్న పేద బడుగు బలహీన మధ్యతరగతి వర్గాల విద్యార్థులను ప్రోత్సహించడంలోనూ, వారి ప్రతిభను వెలికి తీసి వారి విద్యాభివృద్ధికి సహకరించడంలోనూ హరిత ఫౌండేషన్ ప్రతినిధులు చేస్తున్న సేవలు కొనియాడదగినవన్నారు. ఫౌండేషన్ ప్రతినిధి అయ్యగారి సిద్దార్థ ఉపాధ్యాయులు రమణ, గఫార్, చెన్నారెడ్డి, కృష్ణవేణి లక్ష్మీదేవి, శ్రీదేవి, పీరయ్య, మాధవి, మణిమాల, ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా పార్టీ అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈ సందర్భంగా యువజన విభాగం నగర అధ్యక్షుడు గంటి నాగేంద్ర నేతృత్వంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఆయన సేవలను ప్రస్తావిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పార్టీ ముక్య నాయకులు కార్యకర్తలు , అభిమానులు పాల్గొని రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ ఆకస్మిక మృతి

- నివాళులర్పించిన కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరపాలక సంస్థలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న అన్నదానం శ్రీనివాసులు రిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న నగరపాలక కమిషనర్ మనోజ్ రెడ్డి, అధికారులు, సిబ్బంది దేవుని కడపలోని మృతిని స్వగృహానికి వచ్చి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నగరపాలక సంస్థలు బిల్ కలెక్టర్ గా చేరి పదోన్నతి పొందుతూ ప్రస్తుతం సూపరింటెండెంట్ క్యాడర్‌లో పనిచేస్తూ ఉన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ పలువురు అధికారుల మన్ననలు పొందారు. కొంత కాలంగా నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ ఉన్నారు. రోజురోజుకు ఆరోగ్యం క్షీణించడంతో అకస్మాత్తుగా మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో వారు కన్నీరు మున్నీరై విలపించారు. దేవుని కడపలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై భక్తవత్సలం బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ వినాయక చవితి సందర్భంగా మండల వ్యాప్తంగా ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలని తెలియజే శారు. మండపాల వద్ద పార్టీల పాటల కాకుండా భక్తి పాటలకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు త్వరగా అనుమతులు తీసుకొని ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. నిమజ్జనం చేపట్టే ప్రాంతాలు తేదీలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని తెలియజేశారు.

మహిళలకు ఫ్రీ బస్ పథకంతో ఆటో డ్రైవర్లకు తీవ్రనష్టం

ఎఫ్.సి సేవలను మదనపల్లె ఆర్టీవో కార్యాలయంలో పునరుద్ధరించాలి సబ్ -కలెక్టర్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్ల ధర్నా

విశాలాంధ్ర- మదనపల్లె : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆగష్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పథకం పేరుతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవడానికి నేడు జరిగే మంత్రివర్గ సమావేశంలో ముందుకు తీసుకురావాలని ఎన్నికల సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు వాహనమిత్ర పథకం అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముబారక్,బీఎంఎస్ మదనపల్లె మండల కార్యదర్శి రెడ్డి బాషాలు డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ల కటుంబాలను ఆదుకోవాలని కోరుతూ బుధవారం మదనపల్లె సబ్ - కలెక్టర్ కార్యాలయం వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదే రాష్ట్రంలోని అధికార కూటమి ప్రభుత్వం ఆగస్టు 15, 20225 నుండి రాష్ట్రంలోని మహిళలందరికి ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తోందని,దీనిని ఆటో వర్కర్స్ యూనియన్లుగా స్వాగతిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఆటో డ్రైవర్లు మరియు మోటారు కార్మికుల విజ్ఞప్తిని పరిశీలించి ఆగస్టు 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో అందరికి న్యాయం జరిగేలా ఆటో డ్రైవర్ల సమస్యలపై చర్చ జరపాలని కోరారు.చదువుకున్న లక్షలాది మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో స్వయం ఉపాధిగా ఆటోలు,వ్యానులు,ట్యాక్సీలను ప్రైవేట్ ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకుని మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు ప్రయాణీకులను చేరవేస్తూ ప్రభుత్వానికి కోట్లది రూపాయలు పన్నులు చెల్లిస్తూ కంటి మీద కునుకు లేకుండా కుటుంబాలను పోషించు కుంటున్నారని తెలిపారు.2024 సంవత్సరం ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీల మేరకు ఆటో డ్రైవర్లు మోటరు కార్మికులకు వాహనమిత్ర క్రింద రూ.15 వేలు ఇస్తామని,జరిమానాలు పెంచే జీ.ఓ.నెం: 21,31ను రద్దు చేస్తామని,మోటారు రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని,కొత్త వాహనాలకు 5 శాతం వడ్డీతో బ్యాంకు రుణాలు మంజూరు చేస్తామని,ఉచితంగా చంద్రన్న ప్రమాద భీమా రూ.10 లక్షలు అమలు చేస్తామని,పక్క రాష్ట్రాలకంటే పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గిస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకుండా ఆటో డ్రైవర్ల కొట్టడం దుర్మార్గమన్నారు. ఆటోలకు ఎఫ్ సి సేవలు మదనపల్లె ఆర్టీవో కార్యాలయం కాకుండా రాయచోటిలో చేయడం మానుకోవాలని, మదనపల్లె ఆర్టీవో కార్యాలయంలోనే యదావిధిగా ఎఫ్ సి సేవలు కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి మదనపల్లె పట్టణ కార్యదర్శి తిరుమల,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర్ ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా,రెడ్డెప్ప,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్, మస్తాన్, అస్లాం, మహమ్మద్, కరీముల్లా,రమణ నాయక్,చందు,వీర్రాజు,ఖాదర్ భాషా,షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం

విశాలాంధ్ర-కడప : "ప్రపంచ దోమల దినోత్సవం" సందర్భంగా జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి బాబు ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఛాంబర్ నందు జిల్లా మలేరియా అధికారి మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్, వైద్య సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి జోనల్ మలేరియా అధికారి డాక్టర్ జమాల్ బాషా ఈ సందర్భంగా సర్ రోనాల్డ్ రాస్ సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మనోరమ, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శశి భూషణ్ రెడ్డి, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, డెమో భారతి, ఏ.ఎమ్.ఓ. వెంకటరెడ్డి, డిప్యూటీ డెమో రమణమ్మ, సిహెచ్ఓ ముని రెడ్డి, ఎపెడమిక్ సెక్షన్ సిబ్బంది, మలేరియా కార్యాలయ సిబ్బంది, జోనల్ మలేరియా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ప్రపంచ దోమల నివారణ సందర్భంగా మండల కేంద్రమైన బ్రహ్మం గారి మఠంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సెంటర్ నందు వైద్యాధికారి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల ఎన్నో వ్యాధులు సంభవిస్తున్నాయని, అందువల్ల వాటి నివారణకు ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడి దోమల బారి నుండి రక్షించుకోవాలని ఆయన సూచించారు. ఎక్కడైనా మురికి గుంటలలో దోమలు ఉన్నట్లయితే ఆయిల్ బాల్స్ వేసి నివారించుకోవచ్చు అన్నారు.ఈ ర్యాలీలో బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వెంకటరెడ్డి, రామలక్ష్మమ్మ, వీరజ్యోత్స్న, విజయలక్ష్మి, ప్రేమ హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ వ్యాఖ్యలు నిరాధారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దేశ ప్రధాని నరేంద్రమోదీ, ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ నిరాధారణ ఆరోపణలు ఖండిస్తున్నామని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ తెలిపారు. బుధవారం కడపలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ పాలన తీరు కారణంగా దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. ఎన్డీయే పాలనపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కూడా ప్రజల ఆదారాభిమానాలతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు సారధ్యంలో సుభిక్ష పాలన అందించడం జరుగుతోందన్నారు. ఈ విషయంగా రాహుల్‌గాంధీ ఎన్నికల కమిషన్‌తోపాటు ప్రధాని మోదీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు శివారెడ్డి, రాయపోటి సుబ్బరాయుడు, గిరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానవతా సేవలు అభినందనీయం

- ర్యాలీలో పాల్గొని ర్యాలీని ప్రారంభించిన ఎస్ఐ, విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర-సుండుపల్లి: మానవతా సేవలు అత్యద్భుతమని, ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు కలిగి ఉండాలని కోరారు.మానవత సంస్థ వ్యవసా పకులు ఎన్. రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా సుండుపల్లె మానవతా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి మానవతా సంస్థ యొక్క ఉద్దేశాలు అమలు చేసే ఆశయాలను ప్రతిజ్ఞ గావించారు. లిటిల్ ఫ్లవర్, ఆరిజన్, యం కే ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మానవత సంస్థ తరపున జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత మండల అధ్యక్షులు లక్ష్మయ్య నాయుడు, సభ్యులు నాగేశ్వర, రవీంద్రనాధరెడ్డి, అమ్మనాయక్, మహబూబ్ బాషా, రామకృష్ణ రెడ్డి, నాగబాసిరెడ్డి, నూరుల్లా, సుధాకరరెడ్డి, సుబ్రహ్మణ్యం, నాగరాజు మరియు లిటిల్ ఫ్లవర్, అరిజెన్,యం కే ఆర్ కళాశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోండి: ఏఈ

విశాలాంధ్ర -ముద్దనూరు :వినాయకచవితి ఉత్సవాలు ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకోకుండా జరుపుకోవాలని ఏఈ శ్రీనివాస రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాల మండపం కొరకు నిర్మిస్తున్న స్టేజీ విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, విగ్రహాలు తీసుకొచ్చేటప్పుడు, నిమజ్జనం చేసేటప్పుడు విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావునా ప్రజలు అప్రమతంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని ఏ ఈ కోరారు.

సంచార అర్ధసంచార విముక్త జాతుల దినోత్సవ

సభను జయప్రదం చేయండి

పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట : ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే సంచార అర్ధ సంచార విముక్త జాతుల దినోత్సవం సభను జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. బుధవారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో గోడపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సంచార అర్ధసంచార విముక్త జాతుల దినోత్సవం సభ ఈ నెల 30వ తారీఖున విజయవాడలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సంచార జాతులు సదాచార వారసులు సంస్కృతికి వారధులు ఈ సంచార జాతులు అని అన్నారు. వీరు దేశవ్యాప్తంగా నలుమూలల తిరుగుతూ కలలకు మన కూడా కలిగిస్తూ ఆచారాలకు రూపం ఇచ్చారన్నారు. సనాతన ధర్మానికి వారదులుగా ఉండి సాంస్కృతిక వైభవం పునరుద్ధన కోసం బాటలు వేస్తూ సాంగం చేస్తూనారన్నారు . దేశ స్వతంత్రం పోరాట సమయంలో కూడా వీరు గ్రామ గ్రామాలు తిరుగుతూ తమ పాటల ద్వారా, తమ కలల ద్వారా ప్రజలను చైతన్యం చేసినటువంటి గొప్ప సాంస్కృతిక వారసులు ఈ సంచార జాతులు వారని, అటువంటి వారిని గుర్తించి ఈనెల 30వ తారీఖున విజయవాడలో పెద్ద ఎత్తున వారి సమస్యల గురించి బిజెపి ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు మన జిల్లాలో ఉన్నటువంటి సంచారజాతులైన వారు బుడగజంగాలు పూసల దేవర గంటసాయిబు, దాసరి దొమ్మరి, రెల్లి, వడ్డెర ఎరుకుల, యానాది బుడబుక్కల, పిచ్చిగుంట ఇలా అనేక జాతులు మన దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఆధారంగా నోచుకోకుండా ఉన్నారని, వీరందరినీ ఒక తాటిపైకి తీసుకొని వచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కావున ఈ సభ ను సంచార జాతులు వారందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీ పాపయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ,పట్టణ ప్రధాన కార్యదర్శి గిరీష్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతి విషయాన్నీ సీరియస్‌గా తీసుకోకూడదు

విశాలాంధ్ర -మదనపల్లె: విద్యార్థులు ప్రతి విషయాన్నీ సీరియస్ గా తీసుకోకూడదని స్టూడెంట్ ట్రైబ్ కంపెనీ సి.ఈ.ఓ శ్రీ చరణ్ లక్కరాజు అన్నారు. బుధవారం మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో పాల్గొని విద్యార్థులు వ్యాపారవేత్తలుగా మారడానికి కావలసిన అంశాల గురించి వివరించారు. ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పై వివరించారు. విద్యార్థులు ప్రతి విషయాన్నీ సీరియస్ గా తీసుకోకూడదని అన్నారు. విద్యార్థులు ఏ విషయాన్నీ అయిన క్షుప్తంగా వినాలని, వాటిని అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. జనరేటివ్ ప్రీ-ట్రైన్ ట్రాన్స్‌ఫార్మర్ గురించి విద్యార్థులకు వివరించారు. ఎంతో అంది మనకు ఎన్నో విషయాలు చెబుతూ ఉంటారు. మనకు మనం ముందుగా ప్రస్తుతం పరిశ్రమల్లో జరుగుతున్న లేటెస్ట్ టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ ఒకటే చేస్తే మనం జీవితం లో సెటిల్ కాము అని, మనకు అడిషనల్ గా ఆర్టిఫిషల్, డేటా సైన్స్, బ్లాక్ చైన్, రోబోటిక్స్ వంటి కోర్స్ లను అడిషనల్ చేస్తే ఫ్యూచర్ బాగుంటుంది అన్నారు. ప్రతి 3 నెలలకు ఒక కొత్త టెక్నాలజీ వస్తోందని, వాటిపై దృష్టి పెట్టాలను ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి డిగ్రీ ముఖ్యమని అనుకోకుండా టెక్నాలజీ పై దృష్టి పెట్టి మంచి స్థాయికి రావాలని ఆయన అన్నారు. ప్రతి ఇంజనీరింగ్ కోర్స్ లో ఉన్న సందేహాలు ను నివృత్తి చేసినారు. కార్యక్రమం లో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ- ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లె : ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ లో ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటన బుధవారం మదనపల్లె మండలం లో జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పెంచుపాడు గ్రామం, బొంగువారిపల్లికి చెందిన పాపులమ్మ సాగు చేసిన వరి పైరును ఆవులు మేసాయని దూషించింది. దీంతో ఆగ్రహించిన దాయాది మునెప్ప వర్గీయులు కర్రలతో పాపులమ్మ బంధువు విజయలక్ష్మి పై దాడిచేశారు. ఎదురు దాడిలో మునెప్ప వర్గంలోని నందిని గాయపడింది. వారి కుటుంబ సభ్యులు గాయపడిన బాధితులను మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు.. మదనపల్లె తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీధి కుక్కలకు అడ్డాగా తహసీల్దార్ కార్యాలయం

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం తహసీల్దార్ కార్యాలయం వీధి కుక్కలకు అడ్డాగా మారింది. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం కుక్కలు స్వైర విహారం చేశాయి. కార్యాలయానికి వచ్చే ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. సిద్దవటంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్ర వాహనదారులను వెంబడించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేతెత్తుతున్నారు. రాత్రి సమయాలలో సైతం రోడ్లపైకి వచ్చి నడుచుకుంటూ వేళ్లే వారిపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో చిన్నారులు కుక్కల భారీన పడి గాయాల పాలైన పంచాయతీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

మూఢనమ్మకాల నిర్మూలనపై చట్టం చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శాస్త్రీయ లోచనా విధానాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకోవడం, మూఢనమ్మకాల నిర్మూలన కోసం తపించడం, మానవ వికాసానికి పాటుపడడం, మత సంస్కరణలు ప్రజలు అలవర్చుకునేటట్లు చేయడం, కులాంతర వివాహాలను ప్రోత్సహించడం వంటి సమాజ హితము కోరుకున్నటువంటి సంఘసంస్కర్తలను మతోన్మాద శక్తుల హతమార్చడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ అన్నారు. ఎస్ టి యు భవన్ లో జరుగుతున్న ''మూఢనమ్మకాల నిర్మూలన చట్టం""అనే అంశంపై వారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక మూఢనమ్మకాలపై ప్రచారం చేస్తూ ఏ మతానికి జనవిజ్ఞాన వేదిక వ్యతిరేకం కాదని ఏ మతంలో ఉన్న మూఢనమ్మకాలను ఆ మతం వారే నిర్మూలించి ఆ మతంలో ఉన్నఅట్టడుగు వర్గాల వారిని అభివృద్ధి పదం వైపు నడిపించాలని జనవిజ్ఞాన వేదిక కోరుకుంటున్నది అని అన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సలహా మండల సభ్యులు సురేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్‌లు మాట్లాడుతూ కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ కుల నిర్మూలనకు కృషి చేస్తున్న సామాజిక కార్యకర్త గోవింద పన్సరే మహారాష్ట్ర వీరుడు శివాజీ యొక్క వాస్తవ చరిత్రను వీరత్వాన్ని తన స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసంతో ఉత్తేజపరిచి నందుకు 2013 సంవత్సరంలో అతి క్రూరంగా హత మార్చారన్నారు. మహిళా జర్నలిస్టు గౌరీ లంకేష్ మతోన్మాదుల దుశ్చర్యలను తన కలం ద్వారా ప్రశ్నించినందుకు ఆమెను 2017లో కాల్చి చంపారు అన్నారు. ఇలాంటి దుశ్చర్య లను మానుకొని సమాజాన్ని పురోగమనవైపు పైనించేటట్లు ప్రతి ఒక్కరూ పాటుపడాల న్నారు.

రేకలకుంట విద్యుత్ సమస్యలు పరిష్కారం

21 లక్షతో గ్రామాల అభివృద్ధి తెదేపా నేత కానాల మల్లికార్జునరెడ్డి

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీలో ఉన్న గ్రామాల వారిగా విద్యుత్ సమస్యలు సిసి రోడ్లు ఆర్వో వాటర్ ప్లాంట్ సమస్యలను పరిష్కరించేందుకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ 21 లక్షతో గ్రామాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడని తెలుగుదేశం పార్టీ యువ నేత కానాల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే రేకలకుంట పంచాయతీ ఉన్న గ్రామాల వారీగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడని ఈ అభివృద్ధి పనులకు గతంలో శాసనసభ్యులు దృష్టికి సమస్యలు తీసుకెళ్లడంతో సమస్యలను పరిష్కరించేందుకు కొంత నిధులు కేటాయించి గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఉండడంతో అధికారులకు ఆదేశాలు ఇచ్చి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని లక్ష్యంతో ముందుకు పోతున్నాడని అందులో భాగంగానే రేకలకుంట పంచాయతీలో ఉన్న గ్రామాల వారీగా అభివృద్ధి పనులకు ఆర్వో వాటర్ ప్లాంట్‌కు శ్రీకారం చుట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి కృషి కూడా ఎంతో ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో బ్రహ్మంగారిమఠం మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శివ యాదవ్, నాగిపోగు సుధాకర్, కోడూరు రాజు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యుత్ కార్మికుడు ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్క విద్యుత్తు కార్మికుడు కూడా ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవడం వల్ల కుటుంబాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని స్టేట్ బ్యాంక్ మేనేజర్ మైసూరా రెడ్డి తెలిపారు. బుధవారం పులివెందుల పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయంలో ఉన్న విద్యుత్తు కళా వేదిక వద్ద స్టేట్ బ్యాంక్ మేనేజర్ మైసూరా రెడ్డి తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైసూరా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వ్యక్తిగత రుణములు కూడా ఇవ్వడం జరుగుతుందని ఉద్యోగులకు వారి నెలసరి ఆదాయం 30 రేట్లు ఇవ్వబడునని కనీస లోను మొత్తం లక్ష రూపాయలు నుండి 35 లక్షల వరకు ఇవ్వబడునని అతి తక్కువ రేట్లకే లోన్ కూడా ఇవ్వడం జరుగుతుందని , అలాగే పెన్షన్ రుణములు కూడా నెలసరి పెన్షన్కు 18 రెట్లు ఇస్తూ అధికంగా 20 లక్షల వరకు రుణం కూడా మంజూరు చేస్తామని పెన్షనర్లు 76 సంవత్సరాల వరకు రుణములు మంజూరు చేయబడుననీ అలాగే ప్రధానమంత్రి ముద్ర లోన్లు 10 లక్షల వరకు కోలేటరలు మరియు సెక్యూరిటీ లేకుండానే ప్రధానమంత్రి విశ్వకర్మ లోన్లు ప్రధానమంత్రి స్వానిధి , పారిశ్రామిక, చిన్న మధ్యతరహా పరిశ్రమకు లోన్లు అలాగే గృహ రుణములు కనీసం అతి తక్కువ వడ్డీ రేటు 7.50 పర్సెంటు నుండి మహిళలకు 0.05 పర్సెంట్ కలదని వ్యక్తిగత పర్సనల్ అవసరాల కొరకు మీరేంటంటే టాప్ అప్ లోన్లు 5 కోట్ల వరకు మరియు మార్ట్ గేజు లోన్ ఇస్తామని ఇంకొక 20,000 వరకు పిల్లల భవిష్యత్తు కొరకు 0 నుంచి 15 సంవత్సరాల పిల్లలకి చిల్డ్రన్ సేవింగ్ పథకాలు మరియు పెన్షన్ లేని ఉద్యోగస్తులకు మరియు ఉద్యోగం లేని వారికి కూడా పథకాలు కలవని అతి తక్కువ ధరలకే కుటుంబాలకు అతి తక్కువ ప్రీమియంలో కుటుంబ మొత్తానికి ఆరోగ్య మరియు బీమ పథకాలు కూడా వర్తిస్తాయనీ కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవడం వల్ల మీ కుటుంబానికి కూడా భద్రత మరియు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏడిఈ గురు మోహన్ రెడ్డి , నియోజకవర్గ ఏఈలు, లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ల, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఆవిష్కాంధ్ర ప్రారంభోత్సవం

విశాలాంధ్ర- మదనపల్లె: పుంగనూరు రోడ్‌లోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఆవిష్కాంధ్ర ప్రారంభోత్సవం నిర్వహించినట్లు డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి నుండి వర్చువల్‌గా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఆర్. రామ్మోహన్ రెడ్డి, కళాశాల ప్రెసిడెంట్ ఎం. నాగమల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి ఇన్నోవేషన్ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాయుడు స్టార్టప్‌ల ప్రాధాన్యతను వివరించారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నుండి 400 మంది విద్యార్థులు, 8 మంది ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.

ఐటీఐలో అడ్మిషన్లకు 26 వరకు గడువు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప ప్రభుత్వ డీఎల్‌టీసీ, ఐటీఐలో మూడవ దఫా అడ్మిషన్లు ఈ నెల 26వ తేదీ చివరి తేదీ అని ఐటీఐ అసిస్టెంట్ డైరెక్టర్ కె.రత్నరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్, పిట్టర్, మిషనిస్టు, టన్నర్, డీజల్ మెకానిక్, వెల్డర్, కార్పెంటరీ ట్రేడ్లలో సీట్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు కావాల్సిన సర్టిఫికెట్లతో డీఎల్‌టీసీ కార్యాలయం నందు సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 9948278611 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఒకరు మృతి

విశాలాంధ్ర- పెద్ద తిప్ప సముద్రం: ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన మండలం లోని మిట్ట సోంపల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు పోలీసుల వివరాల మేరకు పెద్దతిప్ప సముద్రం మండలం మడుమూరు పంచాయతీ మిట్ట సోంపల్లి గ్రామానికి చెందిన ఆవుల శంకర(55) గొర్రెలు మేపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం గొర్రెలను గ్రామ సమీపాన ఉన్న ఏటిలో నీళ్లు తాగించేందుకు వెళ్లారు. అనుకోని ప్రమాదం వల్ల కాలుజారి ఏటి నీటిలో పడడంతో ఊపిరాడక మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పి టి యం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిహర ప్రసాద్ తెలిపారు.

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లి మండలం,కురవంక గ్రామ పంచాయతీ సెక్రటరీ సి.మణి కుమార్ బెస్ట్ పంచాయతీ సెక్రటరీ అవార్డు అందుకోవడం పట్ల నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 1వ వార్డు మెంబర్ మరియు సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.కృష్ణ మూర్తి అభినందనలు తెలిపారు.బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు జి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ చేతులు మీదుగా కృష్ణమూర్తితో కలసి సి.మణి కుమారుని శాలువా,పుష్ప గుచ్ఛం,పూలమాలతో సన్మానించారు., సన్మాన గ్రహిత సి.మణి కుమార్ మాట్లాడుతూ తనకు నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సర్పంచ్ ద్వారా సన్మానించి,శుభాకాంక్షలు తెలపడం తమ బాధ్యతలను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాచీన మసీదులో నమాజు చదవడం సంతోషకరం

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం ప్రాచీ నమైన మస్జిద్ లో నమాజు చదవడం సంతోషకరంగా ఉందని పర్యాటకులు తెలిపారు. సిద్దవటం కోటలో పచ్చరికను తొక్కేందుకు బుధవారం (ఆఖరి చాషుంబా) రోజున పర్యాటకులు విచ్చేశారు. ఈ సందర్భంగా పర్యాటకులకు జోహార్, అసర్ నమాజులను మస్జిద్ లో చదువుకున్నారు. వారికి మస్జిద్ ముత్తవలి మగ్దూమ్ పీర్ షా ఖాద్రి నమాజును చదివించారు. అనంతరం పర్యాటకులు సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గాలో ఫాతేహాను నిర్వహించి వారి గమ్యస్థానాలకు తిరుగుపయనమాయ్యారు.

చవితి వేడుకలు శాంతియుతంగా జరపండి

విశాలాంధ్ర - సింహాద్రిపురం : వినాయక చవితి వేడుకల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడడమే లక్ష్యంగా సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో సబ్ఇన్స్పెక్టర్ జె. రవికుమార్ పాల్గొని ప్రజలకు సూచనలు అందించారు. ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలను ఎటువంటి మత సామరస్యానికి భంగం కలగకుండా శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమాల్లో ప్రభుత్వం జారీ చేసిన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన కమిటీ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

శాస్త్రీయ దృష్టితో ఆలోచించే విద్యార్థులు తయారు కావాలి

విశాలాంధ్ర-సిద్దవటం : శాస్త్రీయ దృష్టితో ఆలోచించే విద్యార్థులు తయారు కావాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ భాష అకాంక్షించారు. మండలంలోని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ శాస్త్రీయ దృక్పథ దినోత్సవం మరియు ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ భాష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే ధ్యేయం

బీపీసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ముండ్ల శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : రైతుల శ్రేయస్సే తన ధ్యేయమని రైతులకు సకాలంలో రుణాలు అందించేందుకు కృషి చేస్తానని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ముండ్ల శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రుణాలు అందించడంలో వెనుకబడి ఉన్నామని ఉన్నతాధికారులతో మాట్లాడి రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. సొసైటీలో ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. కమిటీ మెంబర్లు అయిన నీలం గోవిందరెడ్డి, మాకం వెంకటసుబ్బయ్యలు బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారికి స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మాజీ అటవీశాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, సీనియర్ మైనార్టీ నాయకులు షబ్బీర్, మాజీ సర్పంచ్ మన్యం మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బీసీ సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రమణ్యం, ముండ్ల రాజశేఖర్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, సొసైటీ బ్యాంకు మేనేజర్ గంగిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ముద్దనూరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బాలికల ఉన్నత పాఠశాల వరకు ప్రపంచ దోమల దినోత్సవ అవగాహన ర్యాలీ వైద్యాధి కారి కరిష్మా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ దోమలపట్ల అప్రమత్తంగా ఉండాలని ,ఆడ ఎనాఫిలిస్ దోమ కుట్టడం వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని సర్ రోనాల్డ్ రాస్ని 1897ఆగస్టు 20న కనుగొన్నారు. ఈ సందర్భంగా ఆరోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యరాక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి,హెడ్ మాస్టర్ రాజేశ్వరి, ఆరోగ్య పర్యవేక్షకులు రామారావు, జయమ్మ,ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ సూర్య కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవం

విశాలాంధ్ర-సిద్దవటం : పొన్నవోలు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిద్ధవటం నలంద పాఠశాల నందు పొన్నవోలు కొత్తపల్లి వైద్య అధికారి జె. ప్రవీణ్ కుమార్ మరియు సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు గారి ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం గురించి ఆ పాఠశాలలోని పిల్లలకు మరియు ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం గా పాటిస్తారని కారణం బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ గారి ఆవిష్కరణను గుర్తుచేసుకునే రోజు. ఇది ప్రపంచ దోమల దినోత్సవాన్ని పాటించడం సర్ రోనాల్డ్ రాస్ కు నివాళి అర్పించే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ సూపర్వైజర్స్ మౌలాలి. సిహెచ్ఓ లోకేశ్వరి. హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య ఆశ ఓబులమ్మ భారతి పద్మ కళావతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య . ఉపాధ్యాయులు. విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న ప్రభుత్వం :ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర - మైదుకూరు : రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని మైదుకూరు ఎంఆర్ఓ రాజసింహకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు,రాహుల్ మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి దాదాపు వందల మంది విద్యార్థులు మైదుకూరు పట్టణానికి చదువు అభ్యసించడానికి వస్తున్నారు, కానీ ఇంతవరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవటం దారుణం కావున జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ హై స్కూల్ నందు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని,డ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ 6400 కోట్లు విడుదల చేయాలని,జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని పీజీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ అందించాలని, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్,విద్యార్థులు సుధీర్,తేజ పాల్గొన్నారు.

దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం దారుణం

పింఛన్లు ఇవ్వకపోతే నిరహారదీక్ష చేస్తాం: రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం దారుణం అని తొలగించిన పెన్షన్లు దివ్యాంగులకు సెప్టెంబర్ నెలలో ఇవ్వని పక్షంలో నిరాహారదీక్ష చేస్తానని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం సాయంత్రం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2024లో 66లక్షల 39వేల మందికి వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్లు అందజేశారని, తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 62లక్షల 19వేల మందికి మాత్రమే పెన్షన్లు అందిస్తున్నదని, 4లక్షల 19వేల మందికి పెన్షన్లు తొలగించిందని అన్నారు. దాదాపు 5లక్షల మందికి పెన్షన్ల డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళ్తున్నాయో వెల్లడించాలన్నారు. ఒక్క ప్రొద్దుటూరు నియోజికవర్గంలోనే 1123మందికి పింఛన్లు తొలగించారని జిల్లాలోని 7నియోజికవర్గాల్లో 9408మందికి పెన్షన్లు తొలగించడమం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వైసీపీ వారిపైనే కక్ష గట్టిందంటే పొరపాటు అని పెన్షన్లు అందుకనే దివ్యాంగులపైనే కక్ష కట్టిందని అన్నారు. దివ్యాంగులకు పెన్షన్లను అందించని పక్షంలో సెప్టెంబర్ 1వ తేదిన నిరాహారదీక్ష చేపడతానని హెచ్చరించారు. ఈ సమావేశంలో దివ్యాంగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల ద్వారానే ఆత్మసంతృప్తి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే మనకు ఆత్మసంతృప్తి లభిస్తుందని విశ్రాంత డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్, మానవతా సంస్థ జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి అన్నారు బుధవారం మానవతా సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి కృష్ణ మూర్తి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు విరామ సమయాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, కేశవరెడ్డి, శివారెడ్డి, నీళ్లబాస్కర్, సురేంద్రరెడ్డి, గోపాల్, మణి, రఘు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను నివారించవచ్చు

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తే వ్యాఅధులను విరావించవచ్చని డాక్టర్ శాంతకుమార్ పేర్కొన్నారు. దోమల దినోత్సవం పురస్కరించుకుని పులివెందుల అర్బన్ బాకరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మహాత్మా జ్యోతి బాపూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ శాంతి కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో బాలికలకు దోమల కాటు వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ, చికున్‌గునియా, ఫైలేరియాసిస్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, శేషగిరి నాయక్, లక్ష్మిదేవి, ప్రేమలత ఆశా కార్యకర్త సావిత్రి స్టాఫ్ నర్స్ సుస్మా పాఠశాల ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు తీరని అన్యాయం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షాకీర్ హుస్సేన్ తెలిపారు. అన్ని రకాల దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ను ఈ సంవత్సరం జనవరి నుండి రీ వెరిఫికేషన్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈనెల 10వ తేదీ నుంచి సచివాలయం పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లును ఇచ్చారు అని, ఇందులో ఎంతోమంది అనర్హులను సైతం అనర్హులుగా ధృవీకరించినట్లుగా నోటీసులు అందజేశారు అన్నారు. మరి కొంతమందికి తాత్కాలిక సదరం సర్టిఫికెట్లును ఇవ్వడం జరిగిందని, దీనివలన వచ్చే సెప్టెంబర్ నుంచి వీరికి పెన్షన్ తొలగించడం జరుగుతుందని షాకీర్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులైన దివ్యాంగుల పింఛన్లను ఏరివేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా అర్హత కలిగిన ఎంతోమంది దివ్యాంగుల పింఛన్లు తొలగించడం అన్యాయం అని అన్నారు. రీ అసెస్మెంట్ ను నిష్పక్షపాతంగా జరిపి అర్హులైన వికలాంగులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్, రామ సుబ్బయ్య, హనుమంతు, ఆసిఫ్ తదితరులు వున్నారు.

మంత్రి సవితను కలిసిన బోడెల బాబుల్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మంగళగిరి లోని జయభేరి అపాంట్మెంట్స్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితను ప్రొద్దుటూరు మండల టీడీపీ కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి కలిశారు. ఈ సంధర్భంగా మండలంలోని స్థానిక సమస్యల గురించి వివరించారు. ఈ సమస్యలపై మంత్రి సవితమ్మ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వేంపల్లిలో దోమల దినోత్సవం

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాళ్ళపల్లి వీధులలో దోమలపై ప్రతిజ్ఞ నినాదాలు తో ర్యాలీ జరిపారు. ఈ సందర్భముగా డాక్టర్ సుభాషిణి మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులను మరియు నివారణ గురించి అనాఫిలిస్ ఆడ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుంది అని సర్ రోనాల్డ్ గారు గుర్తించిన రోజును ప్రపంచ దోమల దినోత్సవం గా పాటించడం జరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో %ణతీ% నిహారిక, శాంతి, వెంకట రత్నం,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీ వున్నిసా బేగం, ఫక్రుద్దీన్,సూపర్వైజర్ అంకయ్య,ఆశాలు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర మలమహానాడు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలోని పాత బస్టాండు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నిరసన కార్యక్రమం తలపెట్టారు. ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో దళిత బడుగు బలహీన వర్గాల మహిళలపై అత్యాచారాలు, హత్యలు వేధింపులు మానసికంగా హింసించడం వంటివి జరగకుండా కూటమి ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆముదాలవలస సౌమ్య పై మానసిక వేధింపులకు గురిచేసి ఆమె ఆత్మహత్యకు కారణమైన తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే కూన రవికుమార్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలమహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్దపల్లి మురళి ప్రసాద్, రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, రాయలసీమ ప్రధాన కార్యదర్శి సుద్ధపల్లి అరుణ్ కుమార్,జిల్లా అధ్యక్షులు సంగటి పుల్లయ్య, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు నారాయణ, ఏసురత్నం, సాత్రి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన కూటమి ప్రభుత్వం

వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్

విశాలాంధ్ర-మదనపల్లె : ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని మదనపల్లె నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శించారు. బుధవారం పట్టణంలోని ఒకటో వార్డు నందు కౌన్సిలర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిస్సార్ అహ్మద్ తోపాటు మాజీ ఎమ్మెల్సీ, వైకాపా రాష్ట్ర కార్యదర్శి నరేష్ కుమార్ రెడ్డి, ఏపీఎండీసీ మాజీ చైర్ పర్సన్ షమీం అస్లాం, మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా కిరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికొదిలేసి, కక్ష్య సాధింపు చర్యలకు దిగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంత మునిశేఖర్, నరీ బాబాయ్, శంకర్ రెడ్డి, సిద్దేశ్వర్, సాంబశివ, శ్రీరాములు, నారాయణ స్వామి, జగన్, చలపతి, ఇడగొట్టి మల్లికార్జున, ముక్కుంట్ల జగదీష్, కొత్తపల్లె మహేష్ బాబు, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, శారదా రెడ్డి, వినూతా భాయి, నాగమణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్రతో బిటెక్ రవి భేటీ

విశాలాంధ్ర-పులివెందుల: మంత్రి కొల్లు రవీంద్రతో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను మంత్రికి వివరించారు. పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి హామీనిచ్చినట్లు బిటెక్ రవి ఈ సందర్భంగా వెల్లడించారు.

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అవగాహన

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలంలో గణేష్ విగ్రహాల ఏర్పాటు చేయనున్న నిర్వాహకులకు సీఐ అనిల్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని గుండ్లూరు, మహల్, కొత్తపల్లి, పారపట్ల, చీకటిపల్లి, రంగనాథపురం గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. గణేష్ మండపాల ఏర్పాటులో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలలో విద్యుత్ వైర్లు షాక్ సర్క్యూట్ అవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అశ్లీల నృత్యాలు, జుగుప్సాకర పాటలు నిషిద్ధమన్నారు. నిమజ్జనం ఊరేగింపులో మద్యం సేవించి అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హస్తవరంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-రాజంపేట: మండల కేంద్రంలోని హస్తవరం గ్రామంలో బుధవారం రాజంపేట వ్యవసాయ శాఖ అధికారిని నాగలక్ష్మి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పంటల సాగుపై, కూటమి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ఆదర్శ రైతు ఏవీ ప్రసాద్ రెడ్డి సాగుచేసిన పంటలను, సొంతంగా తయారు చేసిన వేప కషాయలను, ఘన ద్రవ జీవామృతాలను, పులిసిన మజ్జిగ, దశ పత్ర జీవామృతాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆదర్శ రైతు ప్రసాద్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి రైతు కూడా ప్రసాద్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని పంటలను సాగు చేసి అభివృద్ధి చెందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్బికె మల్లిక, రైతులు సర్పంలు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ సృష్టికర్త 'రాజీవ్ గాంధీ'

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: భారతదేశంలో గ్రామీణ భారతాన్ని అద్భుతంగా సృష్టించి అభివృద్ధి చేసిన మహానేత స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ కొనియాడారు. కడపలోని ముస్లిం అనాథ శరణాలయంలో బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో అక్కడి విద్యార్థులకు, అనాథలకు పండ్లు, కేకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ ఇన్చార్జి హమీద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అధికారులే అండ.. దర్జాగా భూకబ్జా..!

- తెర వెనుక రెవెన్యూ అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్న వైనం
- అధికార పార్టీ నేతను అడ్డుకున్న స్థానికులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-అట్లూరు: మొన్నటివరకు వైసీపీలో ఉన్నటువంటి నాయకులు ప్రభుత్వం మారిన వెంటనే పచ్చ కండువా ముసుగులో అధికారులు అండదండలతో దర్జాగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారని చెప్పడంలో సందేహం లేదు. ఎన్నో సంవత్సరాల నుండి ప్రజల సంక్షేమం కోసం కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ప్రభుత్వ భూమికి కొంతమంది రెవెన్యూ అధికారులు బంధుత్వం పేరుతో దర్జాగా భూమిని ఆక్రమించుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తుండడంతో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే అట్లూరు మండలంలోని కుంభగిరి గ్రామపంచాయతీ సోమశిల పునరావస కాలనీ ఎస్ వెంకటాపురం రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 60, 61 లో సుమారు 12 ఎకరాలు ప్రభుత్వ భూమి గత 25 సంవత్సరాల నుండి ప్రజా అవసరాలకు పబ్లిక్ పర్పస్ గా ఎవ్వరికీ పట్టాలు ఇవ్వకుండా అలాగే ఉంచారు. ఇటీవల కాలంలో వైసిపి వలస నాయకుడు టిడిపి ప్రస్తుతం 2025 సంవత్సరం మార్చి నెలలో సదరు భూమికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని తమ వద్ద ఉన్న ఆధారాల ప్రకారం తమకు ఆన్లైన్ చేయాలని గ్రీవెన్స్ లో అర్జీ పెట్టుకోగా సదరు తాసిల్దార్ ఆర్డీవో గారికి రిఫర్ చేయగా బద్వేల్ ఆర్డీవో60,61 సర్వే నెంబర్ కు సంబంధించి మీ దగ్గర ఎలాంటి డీకేటి అడంగల్ లలో వెబ్ ల్యాండ్ లో మీకు భూములు ఇచ్చినట్లు ఎలాంటి ఆధారాలు లేవని ఇవన్నీ దొంగ పత్రాలు అని వీలు పడదని మీకు ఈ సర్వే నెంబర్ భూమి ఆన్లైన్ చేయడానికి వీలుపడదని ప్రభుత్వ భూమి అని ఎండార్స్మెంట్ ద్వారా తెలిపియున్నారు. ఇదే సర్వే నెంబర్ గత తాసిల్దార్ శ్రీవాణి ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం ఆ హెచ్చరిక బోర్డును తొలగించి ప్రభుత్వ అధికారుల అండదండలతో భూమిని గత రెండు రోజులుగా జెసిబి తో ముళ్ళ కంచెను తొలగించినారు. ఎవరు ఎందుకు భూమిలో ముళ్ళ పొదలను తొలగిస్తున్నారు అని గ్రామస్తులు ఎక్స్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈటె ఈశ్వరయ్య, యేసయ్య, నరసింహులు ,రత్నబాబు ,గుడిసెల శివ తదితరులు ఆక్రమణదారుడిని ప్రశ్నించగా మాకు ఈ సర్వే నెంబర్లు పట్టాలు ఉన్నాయని సరైన సమాధానం ఇవ్వకుండా మీ ఇష్టం వచ్చిన వాళ్లకు ఫిర్యాదు చేసుకోకండి అని దురుసుగా ప్రవర్తించి వెళ్లారు. అనంతరం అట్లూరు తాసిల్దార్ సుబ్బ లక్ష్మమ్మకు ఎస్ వెంకటాపురం గ్రామస్తులు సుమారు 40 మంది మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంట తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ఇది ప్రభుత్వ భూమి అని ఈభూమి లో ఎవరు కూడా సాగు చేయడానికి వీలు లేదని గత 25 సంవత్సరాలు నుండి ఎవ్వరికి పట్టాలు ఇవ్వకుండా గ్రామ ప్రజల అవసరాలైన పబ్లిక్ పర్పస్ కోసం ఈ భూమిని కాపాడుకుంటూ వచ్చామని సదరు భూమిలో కి ఎవరు ప్రవేశించకుండా ప్రభుత్వ భూమిగా బోర్డు పెట్టాలని తెలుపగా ఆర్డీవో దగ్గర పర్మిషన్ తీసుకొని సదరు భూమిలో పనులు చేసుకున్నారని తాసిల్దార్ తెలియపరచినట్లు వారు వివరించారు. ప్రస్తుతం మండలంలో రీసర్వే జరుగుతున్నందున ఎంజాయ్ మెంట్ లో పేర్లు నమోదు చేసుకునేందుకు భూమిలో ముళ్లపొదలను తొలగించే ప్రయత్నం చేసినట్లు సమాచారం.ఇదే నెల ఆగస్టు 5 వ తేదీన విశాలాంధ్ర దినపత్రికలో మాదాపూర్ సర్వే నెంబర్ 10 49/2 లో ఒకరి పేరు మీద 5ఎకరాలు, అలాగే మరొకరి పేరు మీద 3 ఎకరాల భూమి నీఅక్రమంగా ఆన్లైన్లో ముటేషన్ చేశారని వార్త ప్రచురితనం చేయడంతో ఆర్డీవో సదరు భూమిలో హెచ్చరిక బోర్డు పెట్టించారు. ఈ భూ ఆక్రమణదారుడుకి రీసర్వేలో పేర్లు నమోదు చేయించే ప్రయత్నంలో తాసిల్దార్, ఆర్డీవో తెర వెనక ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనిపై విచారించి పేద ప్రజలకు ఇంటి పట్టాలకు భవిష్యత్తు అవసరాలకు , రాష్ట్రంలోనే అతిపెద్ద దళిత కానీలో చిన్న మినీ ఫ్యాక్టరీకి కానీ ఉపయోగించు పోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దళితుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలుకొనసాగిస్తామని హెచ్చరిస్తున్నారు.

భూ ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవు: ఆర్డిఓ చంద్రమోహన్

బద్వేల్ నియోజకవర్గ కేంద్రం 7 మండలాల్లో ఎవరైనా ప్రభుత్వ భూములు కబ్జాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ అన్నారు. బుధవారం అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ ఎస్ వెంకటాపురం లో కొందరు భూ కబ్జాకు పాల్పడుతున్నట్లు విశాలాంధ్ర విలేఖరి చరవాణి లో ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆర్డిఓ చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతుంటే ప్రజలు అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.

1నుండి15 వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-సుండుపల్లి: చౌక దుకాణాల వద్దకు వచ్చే ప్రజల నుండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండే విధంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని తహసీల్దార్ మహబూబ్ చాంద్ పేర్కొన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో చౌక దుకాణపు డీలర్లుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ కార్డు వినియోగదారులకు మంచిగా వ్యవహరించి వారికి సరైన పద్ధతిలో సరుకులు పంపిణీ చేయాలన్నారు. వికలాంగులకు ఇంటి దగ్గరకు వెళ్లి సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు చౌక దుకాణం తెరిచి ఉండే విధంగా రోజుకు ఒక కార్డు ఎంట్రీ చేయాలన్నారు. డిప్యూటీ తాసిల్దార్ యునిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సరైన సమయంలో కార్డుదారులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని రేషన్ కార్డుదారుల నుండి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు చౌక దుకాణపు డీలర్లు పాల్గొన్నారు.

యువత చైతన్యవంతులు కావాలి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలోని యువతీ యువకులు చైతన్యవంతులైతే ఎయిడ్స్, సుఖ వ్యాధులు దూరమవుతాయని ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్టు మేనేజర్ టి.స్వాతి అన్నారు. రాయచోటి పట్టణం హరినాథ్ రెడ్డి డిగ్రీ కళాశాలలో ప్రజా చైతన్య సేవా సంఘం బుధవారం ఎయిడ్స్ సుఖ వ్యాధులు మాదకద్రవ్యాలు పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సుఖ వ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయి, వాటి నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధులు సంభవించినప్పుడు ఎలాంటి నివారణ చర్యలు పాటించాలి తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో లెక్చరర్లు జనార్దన్ రెడ్డి, రామాంజనేయులు, మద్దిలేటి నాయుడు, పిసిఎస్ఎస్ సిబ్బంది అంజనమ్మ, అనిత పాల్గొన్నారు.

11, 12వ తేదీలలో కళా ఉత్సవ్ - 2025 పోటీలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: ఉమ్మడి కడప జిల్లా స్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలు సెప్టెంబర్ 11, 12 తేదీలలో రాయచోటి డైట్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం ఉదయం డైట్లో కళా ఉత్సవ్ 2025 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళలు, సాంప్రదాయ కథ చెప్పడం వంటి విభాగాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, కళారూపాలను ప్రోత్సహించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం" అని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని ఆయన వివరించారు. ఈ పోటీలను వ్యక్తిగత, బృందవిభాగాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు సంబంధించిన ఇతర వివరాల కోసం జిల్లా నోడల్ అధికారి మడితాటి నరసింహారెడ్డి 9440246825ని సంప్రదించవచ్చని తెలిపారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-సుండుపల్లి: దోమల వలన అనేక వ్యాధులు వస్తాయని వాటిని ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాయవరం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు దోమల పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వీరనారాయణ ఎల్ టి శ్రీనివాసులు సిహెచ్ఓ శాల్మోహన్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.